హాస్య కథల
పోటీలో ద్వితీయ
బహుమతి పొందిన
కథ

# వేడావప్పులుసి

ప్రతాప వెంకట సుబ్బారాయుడు

"ఏవండీ!..."

"చెప్పు సరూ.."

"ఎప్పుడూ పేపరేనా..కాస్త నా వంక చూడొచ్చుగా..."

చూడకపోతే పర్యవసానం ఏమిటో తెలుసు గనుక "ఊ చెప్పు" అన్నాడు గంగాధరం.

"మరేమో భళా టీవీవాళ్ళు మగాళ్ళ వంటల పోటీలు కండక్ట్ చేస్తారట..అదీ మన కాలనీకొచ్చి..నేను మీ పేరిచ్చాను.. వచ్చేవారమే వాళ్ళొస్తారు...మీరు చక్కటి వంటొకటి చేసి మంచి ప్రైజు కొట్టేయాలి... అది స్వయంగా చూసి మన కాలనీవాళ్ళు.. టీవీల్లో చూసి బంధువులు, స్నేహితులు కుళ్ళుకు పోవాలి...ఆc.." అంది గారాలు పోతూ సరోజ.

"మాట పప్పుచారులో ముంచావు సరోజా, నేను వంట చేయడమేమిటి? అది రాకే గదా నీ అఘాయిత్యాలన్నీ భరిస్తున్నా, నీ కోర్కెలన్నీ తీర్చి చస్తున్నా..అయినా నీళ్లను సరిగా వేడిచేయడం కూడా రానోడ్ని వంటేం చేస్తాను సరూ.." వాపోయాడు.

"నా కదేం తెలియదు, మీరు ఫైవ్‌స్టార్ హోటల్లోని చెఫ్‌లా అద్భుతమైన పదార్థం క్షణంలో సిద్ధం చేయాల్సిందే. అయినా మగాళ్ళే వంటలు చేయడంలో బెస్ట్ అండీ, నలభీమపాకమనేది అందుకే కదా, పెళ్ళిళ్ళు, శుభకార్యాల్లో మగాళ్ళు ఎడం చేతితో అలా వంట చేసి ఇలా పడేస్తారు చూశారు కదా! అంచేత భళా టీవీ వాళ్ళిచ్చే గిఫ్ట్ మనదే.. నేను ఫిక్సయిపోయాను అంతే" అంది.

ఈసురోమంటూ పడక్కుర్చీలో వెనక్కి వాలిపోయాడు గంగాధరం.

కోటీ వెళ్ళి సెకండ్ హ్యాండ్ పుస్తకాల షాపుల్లో కొన్ని కంట్రీల వంటల పుస్తకాలు కొనుక్కొచ్చి కుస్తీ పట్టాడు. అప్పుడప్పుడు కొన్ని ప్రయత్నాలు, ప్రయోగాలు చేస్తూ, పేస్ట్‌లు, ద్రావకాలు, ఘనీభవించిన పదార్థాలు సృష్టించి విఫలమవుతున్నాడు. సరోజ అతని పక్కనే నుంచుని అప్పడాల కర్రతో కంచాన్ని కొడుతూ ఎంకరేజ్ చేయసాగింది.

❊ ❊ ❊

అనుకున్న రోజు రాగానే వచ్చింది.

భళా టీవీ టీం కాలనీలో దిగింది. యాంకర్ వాక్కాయ్ అందర్నీ పరిచయం చేస్కుని "ఇవాల్టి స్పెషల్ తెలుసుగా.. మగాళ్ళు వంట రుచి చూడబోతున్నాం. మగాళ్ళకు వంటింటి కుందేళ్ళను చేయబోతున్నాం.. ఆడాళ్ళందరూ నా దగ్గరే వుండండి..వారి భర్తలైన మగాళ్ళు తమ తమ వంటగదుల్లోకి వెళ్ళి పావుగంటలో కమ్మని నోరూరించే వంటకంతో రావాలి. అద్భుతమైన రుచికి అప్పన బ్రదర్స్ వారి అప్పడాల గిఫ్ట్ హ్యాంపర్స్ బహుమతి. మరింకెందుకు ఆలస్యం.. వెళ్ళండి.. పొయ్యెలిగించండి" అంది ఉత్సాహపరుస్తూ.

గంగాధరం వంట రూంలోకి వెళ్ళాడు. అన్నీ చదివిన విద్యార్థికి పరీక్షలోఏం గుర్తు రానట్టుంది పరిస్థితి. బహుమతి రాకపోతే సరోజ ఊరుకోదు. పెళ్ళయిన విషయాన్ని మర్చిపోయేలా చేస్తుంది. అహర్నిశం సాధిస్తుంది.


అయిదు నిమిషాలు అయిపోయింది.

పది నిమిషాలయిపోయింది. హడావుడిగా ఏదో గిన్నె కదిలించబోతే పప్పుచారు మూత తెరిచిన జాడీలో పడిపోయింది. దాన్ని చూడంగానే గంగాధరం మనసులో ఓ ఆలోచన తళుక్కుమంది.

ఆ పప్పుచారు కలిసిన ఆవకాయని ఒక గిన్నెలోకి తీసుకుని వేడి చేసి నాలుగు కరివేపరెబ్బలు వేశాడు.

వేడి వేడిగా వున్న ఆ గిన్నెను తీసుకుని బయటకు పరిగెత్తాడు. ఆ హడావుడిలో అతని లుంగీ సగం ఊడిపోయింది. అయినా పట్టించుకోలేదు. యాంకర్ కౌంట్‌డౌన్ చేస్తూ అతనొచ్చేసరికి వన్, జీరో కూడా పూర్తిచేసింది. సరోజ పడిన టెన్షన్ అంతా ఇంతా కాదు. ఒక్కసారిగా ఆమె ముఖంలో రిలీఫ్ చోటుచేసుకుంది.

అందరి వంటలూ రుచి చూస్తూ గంగాధరం దగ్గరకొచ్చి 'మీ వంటకం పేరు?'



బిటెక్(ఎలక్ట్రానిక్స్) చదివి ప్రాజెక్ట్ మేనేజర్‌గా బాధ్యతల్ని నిర్వహిస్తున్న ప్రతాప వెంకట సుబ్బారాయుడు 300లకు పైగా కథలు రాశారు. 250కి పైగా కవితలు, 200 జోక్స్, 50 పిల్లల కథలు రాశారు. అంతర్జాల పత్రికల్లోనూ ఆయన సాహిత్యాన్ని పాఠకులకు అందిస్తున్నారు. స్నేహబంధం అనే కథల సంపుటిని వెలువరించారు. నారా చంద్రబాబునాయుడు, పరుచూరు గోపాలకృష్ణ వంటి పెద్దల చేతుల మీదుగా పురస్కారాలందుకున్న వెంకట సుబ్బారాయుడు 5040 బియ్యపు గింజలపై శ్రీరామ అని రాసినందుకు గాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం సంపాదించారు.

ప్రతాప వెంకట సుబ్బారాయుడు- మొబైల్ నెం.93939 81918




అడిగింది.

'వేడావపులుస్' అన్నాడు.

'ఓహ్ సూపర్బ్ నేమ్... ఏదీ రుచి చూపించండి' అని కొద్దిగా స్పూన్‌తో రుచి చూసింది. అందరి గుండెలు గుబగుబలాడు తున్నాయి. సరోజ గుండె హైస్పీడ్‌తో స్పంది స్తోంది.

'ఓహ్..మార్వలెస్..ఇలాంటి రుచి నేనే పోటీలో చూడలేదు. మీకే ప్రైజ్ అన్నట్టు వెళ్ళేప్పుడు నాకు ఒక టిఫిన్ బాక్స్‌లో 'వేడావపులుస్' ఇవ్వండి. మా ఫ్యామిలీకి పరిచయం చేస్తా..అబ్బా..ఆహా..ఏమి రుచి' అని వంకర్లు పోసాగింది. అందరూ తీర్థం పోయించుకున్నట్టు స్పూన్‌తో చేతిలో పోయించు కుని నాకసాగారు. గంగాధరంకి ఏమీ అర్థం కావడం లేదు.


కొన్ని ఆవిష్కరణలు అనూహ్యంగా జరుగుతాయని తెలుసు.. మరీ ఇంత అనూహ్యంగా అనుకోలేదు.

సరోజ నిండుచంద్రుని మోము అత నిలో ఆనందం నింపింది.

* * *

మరోసారి ఇలాంటి హఠత్ ఉపద్రవం ఎదురవకుండా ఇంట్లో వున్న టీవీని పూర్తిగా పాడుచేసి ప్రస్తుతం మనశ్శాంతితో వున్నాడు గంగాధరం.

*




**సవరణ**

జనవరి సంచికలో ప్రచురించిన కె.బి. కృష్ణ గారి 'వెలుగు పుస్తకం' కథ హాస్యకథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ అని పొరపాటుగా అచ్చయింది. అది తృతీయ బహుమతి పొందిన కథ. పొర పాటుకు చింతిస్తున్నాం. -సం.